Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, మే 31, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## స్లీపర్‌సెల్‌లో యూ ట్యూబర్ బయ్యా యాదవ్



హైదరాబాద్, మే 30, (వాయిస్ టుడే) : యూట్యూబ్ సెలబ్రిటీ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఒకరు బయ్యా సన్నీ యాదవ్. ప్రపంచం మొత్తం బైక్ మీద తిరుగుతూ, అందుకు సంబంధించిన వీడియోస్ ని యూట్యూబ్ లో అప్లోడ్ చేయడం, అవి బాగా వైరల్ అవ్వడం వంటివి జరుగుతూ ఉండేవి. అయితే బెట్టింగ్ యాప్స్ ని ఒక రేంజ్ లో ప్రమోట్ చేయడం వల్ల

(మిగతా 2వ పేజీలో)



# పార్టీలో 3 కుంపట్లు

**హైదరాబాద్, మే 30, (వాయిస్ టుడే)**

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మౌనం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది. ఆయన నిర్ణయాల్లోని ఊగిసలాట, స్పష్టత లేకపోవడం వల్ల పార్టీ శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, కూతురు కవిత – ఈ ముగ్గురికీ పార్టీలో సొంత బలగాలున్నాయి. నిజానికి, ఈ మూడు శక్తులు కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్ బలంగా ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని సమర్థంగా ఎదుర్కొని పార్టీని పటిష్టపరచాల్సిన సమయంలో, అంతర్గత గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ బలహీనపడుతోందిఇటీవలే కవిత రాసిన ఒక లేఖ బహిర్గతం కావడంతో పార్టీలోని విభేదాలు రచ్చకెక్కాయి. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందనే వార్తలు, కథనాలు మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీలో ఈ విభేదాలను నిలువరించడం పార్టీ పెద్దగా కేసీఆర్ కే సాధ్యం. ఆయన చొరవ తీసుకుంటేనే ఈ పరిస్థితికి ముగింపు పడుతుంది. లేదంటే, ఈ అంతర్గత కలహాలు పార్టీని పూర్తిగా ముంచే ప్రమాదం ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్యనే ఆధిపత్య పోరు నడుస్తుండడంతో పార్టీలోని కీలక నేతలతో సహా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కవిత రాసిన లేఖ ఈ గ్రూపు తగాదాలకు కొత్త మలుపునిచ్చింది. కవిత అమెరికా పర్యటనకు వెళ్లి


(మిగతా 2వ పేజీలో)



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన వాయిదా

హైదరాబాద్ మే 30 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వాయిదా పడింది. దీంతో మంత్రి వర్గ విస్తరణ, టీ పీసీసీ పోస్టుల భర్తీ ఆశావహులకు ఆడియాశలు ఎదురయ్యాయి. సీఎం ఢిల్లీకి వెళ్లగానే మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం వెలువడుతుందని అందరూ భావించారు. కానీ ఆయన పర్యటన అర్ధాంతరంగా వాయిదా పడడంతో ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.అయితే ఢిల్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పార్టీ హైకమాండ్ నుంచి పిలుపు అందింది. శుక్రవారం పార్టీ వ్యవహారాలపై చర్చించాలని హైకమాండ్ వారికి సూచించింది. కానీ రేవంత్ పర్యటన వాయిదా పడడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.గత ఆదివారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమైన సంగతి తెలిసిందే. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో మరిన్ని చర్చలు, సమావేశాల కోసం సోమవారం వారిని ఢిల్లీలోనే ఉండమని కోరారు. కానీ వారి అపాయింట్‌మెంట్ లభించకపోవడంతో.. ముఖ్యమంత్రి రేవంత్ నిరాశతో హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. అయితే సీఎం, పీసీసీ ప్రెసిడెంట్ శుక్రవారం ఢిల్లీకి రావాలని ఏఐసీసీ మళ్లీ ఆదేశించింది. సీఎం మాత్రం ఢిల్లీకి వెళ్లకుండా హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. అయితే ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అపాయింట్‌మెంట్ ఖరారు కాకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్లలేదని గాంధీ భవన్ వర్గాల ద్వారా తెలిసింది.

# సుంకాలపై ట్రంప్‌కు అనుకూలంగా తీర్పు



న్యూ ఢిల్లీ మే 30 : బీఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ సర్కార్ అప్పీల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ట్రంప్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించింది. ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేసింది. దీనిపై జూన్ 5లోగా ఫిర్యాదుదారులు, జూన్ 9లోగా పరిపాలనాధికారులు స్పందించాలని ఆదేశించింది.రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'లిబరేషన్ డే' పేరుతో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలపై భారీస్థాయిలో సుంకాలు విధించారు అయితే, ఈ సుంకాల విషయంలో అధ్యక్షుడు ట్రంప్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ట్రంప్ టారిఫ్‌లు అమలుకు యూఎస్ ట్రేడ్ కోర్టు బ్రేకులు వేసింది. ప్రతి దేశంపైనా విస్తృత టారిఫ్‌లు విధించే అధికారాలు ట్రంప్‌కు లేవని తేల్చి చెప్పింది.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం కింద అధ్యక్షుడికి ప్రపంచదేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించే అధికారం ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆందోళనకు గురిచేయడమే కాకుండా దేశాల మధ్య వాణిజ్య యుద్ధానికి దారితీసిన సుంకాలను రద్దు చేసింది. ట్రంప్ తన అధికార పరిధిని దాటి దేశ వాణిజ్య విధానాన్ని తన ఇష్టాయిష్టాలకు అనుగుణంగా మార్చివేశారని ఆరోపిస్తూ భారీ సంఖ్యలో దాఖలైన కేసులపై విచారణ జరిపిన న్యూయార్క్‌లోని అమెరికా అంతర్జాతీయ వాణిజ్య కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. విచారణ సమయంలో 'భారత్–పాక్ ఉద్రిక్తతల అంశాన్ని ట్రంప్ సర్కారు ప్రస్తావించగా.. కోర్టు దాన్ని తోసిపుచ్చింది.

# వివాదంలో సినిమా అవార్డులు



**హైదరాబాద్, మే 30, (వాయిస్ టుడే)**

తెలంగాణలో రాజకీయ వేడి రాజుకుంది. గద్దర్ పేరుతో అవార్డులు ప్రకటిస్తూ.. 'పుష్ప 2' హీరో అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా పురస్కారం ఇవ్వడంపై బీజేపీ కాంగ్రెస్‌ను ఎండగడుతోంది. ఒకవైపు పోలీసులకు వ్యతిరేకంగా ఉన్న సినిమాను విమర్శిస్తూనే.. మరోవైపు అదే వ్యక్తికి అవార్డు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తోంది. ఇది కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ వివాదం ఎటు దారి తీస్తుందో చూడాలి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణలో రాజకీయ విమర్శలు నానాటికీ తీవ్రమవుతున్నాయి. తాజాగా.. తెలంగాణ బీజేపీ తన సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో అవార్డులను ప్రకటించింది. ఈ పురస్కారాల్లో భాగంగా, 'పుష్ప 2' సినిమా హీరోగా చేసిన అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి అవార్డు వరించింది. అయితే.. ఈ నిర్ణయంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో, ముఖ్యంగా బీజేపీ నుండి పరోక్ష విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిజానికి, 'పుష్ప' సినిమాలో పోలీసులు, ప్రభుత్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా హీరో వ్యవహరించడంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గతంలో తీవ్ర విమర్శలు చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి పాత్రలను ప్రోత్సహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన సంధ్యా థియేటర్ ఘటనలో కూడా అల్లు అర్జున్ తీరుపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు

(మిగతా 2వ పేజీలో)

# పెహల్గమ్ బాధితులతో మోడీ మాట



కాన్పూర్, మే 30 : నరేంద్ర మోదీ శుక్రవారం కాన్పూర్ పర్యటనలో భాగంగా పహల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన వ్యాపారి శుభం ద్వివేదీకి చెందిన కుటుంబ సభ్యులను కలిశారు. ప్రధానమంత్రి మోదీని కలిసిన తర్వాత శుభం ద్వివేదీ భార్య అయిన ఆశాన్య ద్వివేదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం ఇంకా ముగియలేదని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.ఆశాన్య ద్వివేదీ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి మోదీ మాతో మొత్తం దేశం, ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. ఆయన చాలా బాధపడ్డారు, పహల్గాం ఉగ్రవాద దాడి రోజు ఏం జరిగిందో నన్ను అడిగారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం ముగియలేదని ఆయన అన్నారు. మళ్ళీ కలుస్తానని ఆయన హామీ ఇచ్చారు" అని తెలిపారు.ప్రధానమంత్రి మోదీని కలిసిన తర్వాత శుభం ద్వివేదీ తండ్రి సంజయ్ ద్వివేదీ మాట్లాడుతూ, "పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక ఆపరేషన్ ప్రారంభించారు, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం చేసినందుకు మేము కృతజ్ఞతలు తెలియజేశాం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో మొత్తం దేశం ప్రధానమంత్రితో ఉంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని ప్రధానమంత్రి మోదీ మాకు చెప్పారు. ప్రధానమంత్రి మోదీ కూడా భావోద్వేగానికి లోనయ్యారు" అని అన్నారు.కాన్పూర్ ఎంపీ రమేష్ అవస్థి ఒక వారం క్రితం ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ రాసి, పహల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన శుభం ద్వివేదీ కుటుంబాన్ని కలవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఆయన రిక్వస్ట్ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం కాన్పూర్‌లోని చాకేరి విమానాశ్రయంలో పహల్గామ్ ఉగ్రవాద బాధితుడు శుభం ద్వివేది కుటుంబాన్ని కలిశారని వార్తా సంస్థ

(మిగతా 2వ పేజీలో)

మొదటిపేజీ తరువాయి)

## వివాదంలో సినిమా అవార్డులు

అదే కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా సాహసం చేసిన పాత్రకు అవార్డు ఇవ్వడం, అంతేకాకుండా పోలీసుల ఊచకోతకు కారణమైన నక్సల్ నేపథ్యం ఉన్న గద్దర్ పేరుతో అవార్డులు ప్రకటించడంపై బీజేపీ పరోక్షంగా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. బీజేపీ తెలంగాణ తన సోషల్ మీడియా ఖాతాలో “రంగు రంగుల జండాలు మార్చిన రంగోలి రేవంత్ నాయకత్వంలో... అసలు రంగు కాంగ్రెస్ నాయకులు మర్చిపోయినట్టున్నారు” అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. దీని ద్వారా.. ఒకవైపు పోలీసులకు వ్యతిరేకంగా ప్రచారం చేసే సినిమాలను, వ్యక్తులను విమర్శిస్తూనే, మరోవైపు అటువంటి వారికి అవార్డులు ఇవ్వడం, గతంలో నక్సల్ ఉద్యమ నేపథ్యం ఉన్న వారికి పురస్కారాలు ప్రకటించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తుందని బీజేపీ పరోక్షంగా ఆరోపిస్తోంది. ఇది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ విమర్శలకు మరింత పదును పెడుతూ.. ‘పోలీసులపై ఇంత ప్రేమ ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు... అదే పోలీసుల ఊచకోతకు కారణమైన గద్దర్ పేరును ఉత్తమ అవార్డులకు పెడతారు’ అని బీజేపీ ఆరోపించింది. అమాయక ప్రజల, పోలీసుల ప్రాణాలను కబళించే నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అణచివేస్తుంటే.. కాంగ్రెస్ నాయకులే అడ్డుపడతారని బీజేపీ మండిపడింది. అంతా మీ ఇష్టమేనా.. మీరే విమర్శించి.. మీరే అవార్డులు ఇస్తారా’.. సంచలన పోస్ట్ వైరల్..కల్పిత పాత్ర అయిన పోలీసును సినిమాలో అవమానిస్తే బాధపడుతున్న మంత్రి అనసూయ (సీతక్క), నిజ జీవితంలో పోలీసులను ఊచకోత కోసిన నక్సలైట్లకు శ్రద్ధాంజలి ఘటిస్తారని, వారి ఆశయ సాధనకు పాటు పడతామని అనడం విడ్డూరమన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ కపట బుద్ధిని చూపుతుందని.. ‘ఊసరవెల్లి కూడా ఉరేసుకుంటుంది’ అని బీజేపీ ఎద్దేవా చేసింది. నక్సలిజంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న వైరుధ్యపూరిత వైఖరిని ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## స్లీపర్‌సెల్‌లో యూ ట్యూబర్ బయ్యా యాదవ్

ఇతనిపై కేసులు నమోదు చేసి గత కొంతకాలంగా పోలీసులు ఇతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఎట్టకేలకు రీసెంట్ గా అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని ఇతన్ని విచారించగా కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. ‘ఆపరేషన్ సింధూర్’ సమయంలో ఇతను పాకిస్తాన్ లో ఉండేవాడట. దుబాయ్ లో ఉన్నప్పుడు ఈయనకు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఆయన దుబాయి నుండి నేరుగా పాకిస్తాన్ కి వచ్చాడు. ఇప్పటి వరకు ఈయన 5 సార్లు పాకిస్తాన్ కి వెళ్లినట్టు సమాచారం. అసలు ఇరు దేశాల మధ్య రాకపోకలు ఆగిపోయిన సమయంలో ఇతను పాకిస్తాన్ కి ఎలా చేరాడు?, దేశం కష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇతను శత్రు దేశం లో ఎందుకు తలదాచుకున్నాడు? అనే అంశాలపై ప్రస్తుతం పోలీసులు ఆరా తీస్తున్నారు. రీసెంట్ గానే పాకిస్తాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె తో సన్నీ కి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోసం లో కూడా విచారిస్తున్నారు పోలీసులు. ఇతని గురించి తెలిసిన ఈ కొత్త నిజాలను చూసి నెటిజెన్స్ నోరెళ్లబెడుతున్నారు. ఎదో బెట్టింగ్ స్కాం లో ఒక్కటే ఇరుకున్నాడని అనుకుంటే, ఇరు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న సమయం లో శత్రు దేశం లో తలదాచుకోవడం లో ఆంతర్యం ఏమిటి?, ఇతనికి కూడా పాకిస్తాన్ టెర్రరిస్ట్స్ తో సంబంధాలు ఉన్నాయా?, మన దేశం లో పాకిస్తాన్ స్లీపర్ సెల్స్ చాలా మంది ఉన్నారు. రీసెంట్ గానే వైజాగ్ లో కూడా ఒక స్లీపర్ సెల్ ని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసిన సంగతి మన అందరికీ తెలిసిందే. బన్నీ సన్నీ యాదవ్ కూడా ఆ కోవకు చెందిన వ్యక్తియేనా? అని అతన్ని అనుసరించే వాళ్ళు కూడా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు పోలీసులే తెలియచేయాల్సి ఉంటుంది. సన్నీ యాదవ్ ఒక విధంగా అరెస్ట్ అవ్వడానికి కారణం అన్వేష్ అనొచ్చు (నా అన్వేషణ, ప్రపంచ యాత్రికుడు). బెట్టింగ్ యాప్స్ పై ఆయన పెద్ద యుద్ధమే చేస్తున్నాడు. గతంలో ఈ అంశంపై వీళ్లిద్దరి మధ్య గొడవలు వేరే లెవెల్ లో జరిగాయి. అసభ్యకరమైన పాదయాజాలంతో దూషించుకున్నారు. అన్వేష్ వల్ల సన్నీ యాదవ్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయడం లో కింగ్ అని తెలిసి అతని పై కేసు ని నమోదు చేసాడు, ఎట్టకేలకు ఇప్పుడు అదుపులోకి తీసుకున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు..

### పాక్ మరోసారి వస్తే కోలుకునే అవకాశమివ్వం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, మే 30 : భారత నౌకాదళానికి చెందిన ప్రతిష్ఠాత్మక విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నౌకాదళ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో భారత నౌకాదళం ప్రదర్శించిన అద్భుతమైన సముద్ర సంసిద్ధతను కొనియాడారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, “శక్తిమంతమైన దాడులతో భారత్ దూసుకురావడంతో, సైనిక చర్యలను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచ దేశాలను అభ్యర్థించింది. మనం మన నిబంధనలకు అనుగుణంగానే ఆపరేషన్‌ను నిలిపివేశాం. ఆ సమయంలో నౌకాదళం పాత్ర ప్రశంసనీయం. పాకిస్థాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను మన వాయుసేన ధ్వంసం చేయగా, అదే సమయంలో సముద్రంలో మన నౌకాదళం చూపిన సంసిద్ధత పాకిస్థాన్ నౌకాదళాన్ని కనీసం ఒక్క అడుగు కూడా కదలనివ్వకుండా చేసింది” అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.”మీరు (నౌకాదళం) ముందుగానే మోహరించడంతో పాకిస్థాన్ ధైర్యం దెబ్బతింది. మీరు పాక్‌పై ప్రత్యక్షంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా రాలేదు. మీ సన్నద్ధతే ఆ దేశానికి బలమైన సందేశాన్ని పంపింది. భారత నౌకాదళ శక్తిని, సైనిక సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయంతో వణికిపోయింది” అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కేవలం విరామం మాత్రమే ఇచ్చామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. “పాకిస్థాన్ మరోసారి తప్పు చేస్తే, ఈసారి కోలుకునే అవకాశం కూడా ఇవ్వకుండా అత్యంత తీవ్రంగా ప్రతిస్పందిస్తాం” అని ఆయన హెచ్చరించారు.

## నేను క్షమాపణలు చెప్పను’.. తేల్చి చెప్పిన కమల్‌హాసన్



చెన్నై మే 30 : స్టార్ హీరో కమల్‌హాసన్ తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఆయన చిత్రం ‘థగ్ లైఫ్’ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కన్నడ భాషను కించపరిచేలా ఉన్నాయంటూ.. కన్నడిగులు కమల్‌పై మండిపడుతున్నారు. కమల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ విషయంపై కమల్ స్పందించరు. తాను తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతానని లేకుంటే చెప్పను అని తేల్చి చెప్పేశారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని.. వాటిని గౌరవిస్తానని అన్నారు.‘థగ్ లైఫ్’ ఈవెంట్‌లో కమల్ మాట్లాడుతూ.. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందంటూ వ్యాఖ్యానించారు. దీనిపై కర్ణాటక అధికార, ప్రతిపక్ష నేతలతో పాటు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తీవ్రంగా స్పందించింది. మే 30లోగా కమల్ క్షమాపణ చెప్పకపోతే థగ్ లైఫ్ సినిమాను అడ్డుకుంటామని ప్రకటించింది. మరోవైపు కమల్ తాను చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికే వివరణ ఇచ్చారు. అవి ప్రేమతో చేసిన వ్యాఖ్యలేనని.. ప్రేమ ఎన్నడూ క్షమాపణ చెప్పదన్నారు.

# పార్టీలో 3 కుంపట్లు



తిరిగి వచ్చే సమయంలో నాటకీయంగా ఈ లేఖ లీక్ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ లీకు వెనుక ఎవరున్నారనేది పక్కన పెడితే, అసలు కవిత పార్టీకి సంబంధించిన అంశాలపై లేఖ రాయాల్సినంత తీవ్రమైన పరిస్థితులు బీఆర్ఎస్ లో ఏర్పడ్డాయనేదే ఇక్కడ కీలకం. ఈ లేఖ తానే రాశానని కవిత స్వయంగా అంగీకరించడం పార్టీలో విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తోంది. పార్టీ బలోపేతం కోసమే తాను ఈ లేఖ రాశానని కవిత చెప్పినప్పటికీ, దీనికి మీడియాలో, సోషల్ మీడియాలో లభించినంత విస్తృతమైన చర్చ క్షేత్రస్థాయిలో జరగలేదు. ప్రజలు కూడా ఇదంతా ఒక కుటుంబ డ్రామాగానే ఉందని, కేసీఆర్ జోక్యం చేసుకుంటే అంతా సమిసిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో కూడా కవితకు ఆశించిన మద్దతు లభించలేదు. ఈ లేఖ వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయనే అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఎయిర్‌పోర్ట్‌లో కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పడంపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ‘కవిత సీఎం సీఎం’ అంటూ ఆమె అనుచరులు చేసిన నినాదాలను కవిత వారించి ఉంటే, ఆమె కేసీఆర్‌ను ధిక్కరించలేదనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో కలిగి, ఆమెకు కొంత మద్దతు లభించేది. బీఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆధిపత్య పోరుపై భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కేటీఆర్ ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండడంతో పార్టీలో ఆయనది ప్రత్యేక స్థానం. ఇదే సమయంలో పార్టీలో హరీశ్ రావుకు కూడా కీలక ప్రాధాన్యతే ఉంది. ఉద్యమ సమయం నుంచి పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న హరీశ్ రావుపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటే బాగుంటుందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. పార్టీలో కుటుంబ సభ్యుల మధ్యే పోరు నడుస్తుండడంతో కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. హరీశ్ బలమేంటో, తనయుడి బలహీనత ఏంటో బాగా తెలిసిన కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను ఒక మెట్టు ఎక్కించడానికి, మేనల్లుడు హరీశ్ ను ఒక మెట్టు దించే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు చేశారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం సాధించిన తర్వాత హరీశ్ కి మంత్రి పదవి ఇవ్వకుండా దూరం పెట్టారు. దీంతో ఆయన సిద్దిపేటకే పరిమితమయ్యారు. ఆ తర్వాత ఏకపక్షంగా కేటీఆర్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టారు. అప్పుడు కూడా కేటీఆర్ నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధమని హరీశ్ తన విధేయతను ప్రకటించారు. అనంతరం ఇంటా బయట తీవ్ర ఒత్తిడి రావడంతో హరీశ్ కి మంత్రి పదవి ఇచ్చినా... అంతకు ముందు నీటిపారుదల మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్న హరీశ్ కు ఆ శాఖ కాకుండా ఆరోగ్య శాఖ బాధ్యతలు ఇచ్చారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ కు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఇతర ఉప ఎన్నికల్లో ప్రాధాన్యత తగ్గించడంతో అప్పుడు బీఆర్ఎస్ బలహీనపడగా, బీజేపీ బలపడింది. కవిత ఎదురు తిరగడానికి అనేక కారణాలున్నాయి. తనను లిక్కర్ కేసులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అరెస్టు చేస్తే కేసీఆర్ ఆ పార్టీపై వెనకడుగు వేస్తున్నారనే అభిప్రాయం కవితలో ఏర్పడింది. రజతోత్సవ సభలో కేసీఆర్ బీజేపీపై తేలికపాటి విమర్శలు చేయడం వల్ల పార్టీపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయని ఆమె తండ్రికి రాసిన లేఖలో చెప్పడానికి ఇదే ప్రధాన కారణం. రాజకీయంగా బీజేపీ కోసం తనను బలిపశువు చేశారనే ఆగ్రహం ఆమెలో ఉంది. తనను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన పార్టీ తాను జైలు పాలైనా పట్టించుకోలేదనే బాధ కవితలో ఉంది. లిక్కర్ స్కాంలో జైలు నుంచి వచ్చిన తర్వాత కవిత ఇంటికే పరిమితం అవుతారని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తే ఆమె సామాజిక తెలంగాణ నినాదంతో ప్రజల్లోకి వచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర గేయంపై ఆమె తెలంగాణ జాగృతి తరఫున పలు నిరసనలు చేపట్టినా పార్టీ నుండి ఆమెకు మద్దతు లభించలేదు. దీనికి కేసీఆర్, కేటీఆర్ కారణమని భావన ఆమెలో ఏర్పడింది. పార్టీలో ఇంత గందరగోళానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత ఎవరు అనే అనవసర ప్రశ్న రావడమే. పార్టీ రజతోత్సవ సభను కూడా అంతా తానై నడిపించిన కేసీఆర్ పై ఇలాంటి సందేహాలు రావడం పార్టీకి కీడు చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకైనా పార్టీలో ఇలాంటి ప్రశ్నలు మళ్లీ తలెత్తకుండా కేసీఆర్ మౌనం వీడి కచ్చితమైన సందేశాన్ని పార్టీకి ఇస్తే బీఆర్ఎస్ కు అదే శ్రీరామరక్ష.

# పెహల్గమ్ బాధితులతో మోడీ మాట



పిటిఐ రిపోర్టు చేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మందిలో ద్వివేది కూడా ఉన్నారు.”పీఎంఓ నిర్ణయం గురించి మృతుల కుటుంబ సభ్యులకు ముందే తెలియజేశాం. ప్రధాని మోదీ తన ప్రత్యేక విమానం దిగిన వెంటనే విమానాశ్రయంలో శుభం భార్య అశాన్య, ద్వివేదీతల్లిదండ్రులు సంజయ్ ద్వివేది, సీమా ద్వివేదిని కలుస్తారు” అని కాన్పూర్ జిల్లా మేజిస్ట్రేట్ జితేంద్ర ప్రతాప్ సింగ్ ముందుగా వార్తా సంస్థ పిటిఐకి తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 12న వివాహం చేసుకున్న ద్వివేది తన భార్య, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పహల్గామ్‌ను సందర్శిస్తుండగా, ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరపడంతో ఆయన మరణించారు. ఏప్రిల్ 24 ఉదయం పూర్తి ప్రభుత్వ గౌరవాలతో ఆయన స్వగ్రామంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ మంత్రులు యోగేంద్ర ఉపాధ్యాయ్, రాకేష్ సచన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### పాకిస్తాన్ కు స్ట్రాంగ్ వార్నింగ్

కిస్తాన్‌లోని ఉగ్రవాదుల రహస్య స్థావరాలలోకి చొచ్చుకువెళ్లి, వారిని నాశనం చేశామని ప్రధాని మోదీ అన్నారు. మన సైన్యం ఎంత పరాక్రమం ప్రదర్శించిందంటే, పాకిస్తాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవలసి వచ్చిందన్నారు. ఈ స్వాతంత్ర్య పోరాట భూమి నుండి, భారత సైన్యం ధైర్యసాహసాలకు పదే పదే సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో వేడుకున్న శత్రువు ఎలాంటి భ్రమలో ఉండకూడదని పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మూడు సూత్రాలను నిర్దేశించుకుందని ప్రధాని మోదీ తెలిపారు. ముందుగా- ప్రతి ఉగ్రవాద దాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుంది. దాని సమయం, పద్ధతి, పరిస్థితులను మన త్రివిధ దళాలు నిర్ణయిస్తాయి. రెండవది, భారతదేశం ఇకపై అణు బాంబు బెదిరింపులకు భయపడదు. దాని ఆధారంగా ఎవరూ ఎటువంటి నిర్ణయం తీసుకోరు. మూడవది, భారతదేశం ఉగ్రవాదానికి అధిపతిని, ఉగ్రవాదాన్ని పోషించే ప్రభుత్వాన్ని ఒకే దృష్టితో చూస్తుంది. పాకిస్తాన్ రాజ్య, రాజ్యేతర శక్తుల ఆటలు ఇక పనిచేయవు. సరళంగా చెప్పాలంటే కాన్పురియాలో, శత్రువు ఎక్కడికైనా భయపడి తరిమివేసతామని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశ స్వదేశీ ఆయుధాల బలాన్ని, మేక్ ఇన్ ఇండియా సత్తాను ప్రపంచం చూసిందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మన భారత ఆయుధాలు, బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించాయి. లక్ష్యాలను నిర్ణయించిన చోట పేలుళ్లు జరిగాయి. స్వావలంబన భారతదేశం అనే సంకల్పం నుండి మనకు ఈ బలం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రక్షణ రంగంలో స్వావలంబనలో పెద్ద పాత్ర పోషిస్తుండటం మొత్తం రాష్ట్రానికే గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు. కాన్పూర్‌లో ఒక పాత ఆయుధ కర్మాగారం ఉన్నట్లుగానే, అటువంటి 7 ఆయుధ కర్మాగారాలను పెద్ద ఆధునిక కంపెనీలుగా మార్చామన్నారు. నేడు దేశంలోనే అతిపెద్ద రక్షణ కారిడార్ ఉత్తరప్రదేశ్‌లో నిర్మిస్తున్నారు. ఒకప్పుడు అక్కడి నుండి పరిశ్రమలు వలస వస్తున్న సమయంలో, ఇప్పుడు రక్షణ రంగానికి చెందిన పెద్ద కంపెనీలు అక్కడికి వస్తున్నాయని ప్రధాని వెల్లడించారు. పెద్ద మెట్రో నగరాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, అన్ని వనరులు ఇప్పుడు మన కాన్పూర్‌లో కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సరైన ఉద్దేశాలు, దృఢ సంకల్పం, మంచి ఉద్దేశాలు కలిగిన ప్రభుత్వం ఉంటే దేశం, రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిజాయితీగా కృషి చేయవచ్చో కాన్పూర్ మెట్రో ఒక నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి మోదీ తన పర్యటన సందర్భంగా కాన్పూర్‌కు పెద్ద బహుమతిని ఇచ్చారు. 47 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. కాన్పూర్ మెట్రో రైలు ప్రాజెక్టులోని చున్నిగంజ్ నుండి కాన్పూర్ సెంట్రల్ వరకు కొత్త భూగర్భ విభాగాన్ని ప్రారంభించారు. ఈ విభాగంలో 5 కొత్త భూగర్భ స్టేషన్లు (చున్నిగంజ్, బడా చౌరహా, నవీన్ మార్కెట్, నయగంజ్, కాన్పూర్ సెంట్రల్) ఉన్నాయి. కాన్పూర్ మెట్రో విస్తరణతో, లాల్ ఇమ్లి, జెడ్ స్క్వేర్ మాల్, గ్రీన్ పార్క్ స్టేడియం, పరేడ్ గ్రౌండ్, బుక్ మార్కెట్, సోమ్‌దత్ ప్లాజా వంటి ముఖ్యమైన ప్రదేశాలు నేరుగా మెట్రోకు అనుసంధానించడం జరుగుతుంది. ప్రస్తుతం, ఐఐటీ కాన్పూర్ నుండి మోతీజీల్ వరకు 9 స్టేషన్లు పనిచేస్తున్నాయి. ఇక అలాగే, ఘటంపూర్‌లో 660 మెగావాట్ల విద్యుత్ యూనిట్‌ను, పాంకిలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రధాని ప్రారంభించారు

# కుటుంబ కథా చిత్రమ్...



హైదరాబాద్, మే 30, (వాయిస్ టుడే) : నిజమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావాల్సిన కష్టం కాదు ఇది. ఒకవైపు కుమారుడు. మరొకరు కుమార్తె. ఇద్దరూ రక్తం పంచుకుపుట్టిన వారే. పేగు తెంచుకున్న వారే పీకలు కోసేందుకు సిద్ధమవ్వడం అదీ తన కళ్ల ముందే జరుగుతుండటం ఏ తండ్రికీ రాకూడని కష్టం. ఆస్తిపాస్తులంటే...అటో ఇటో పంచి ఇవ్వవచ్చు. కానీ పార్టీని పంచి పెట్టడమంటే ఆచరణలో సాధ్యం కాదు. ఇందులో తూనికలు.. కొలతలు... బరువులకు తావుండదు. ఒకే లెక్క. ప్రాంతీయ పార్టీలో ఒకరి నాయకత్వమే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. నెంబర్ వన్, నెంబర్ 2 అనేది ఉంటే అది పార్టీ పతనానికి దారి తీస్తుంది. అందుకే నెంబర్ 2 ప్రాంతీయ పార్టీల్లో ఉండనే ఉండవు. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు పెద్ద కష్టమే వచ్చిపడింది. ఏ తండ్రికీ రాని రాజకీయ నష్టం సొంత కుటుంబ సభ్యుల నుంచి వచ్చింది. బయట వ్యక్తులనయితే కేసీఆర్ అస్సలు లెక్క చేయరు. వెనువెంటనే పార్టీ నుంచి బయటకు పంపేవారు. కానీ ఇప్పుడు తన కుమార్తె కల్వకుంట్ల కవితను బయటకు పంపలేని పరిస్థితి. అలాగని కేటీఆర్ కు కాదని కవిత కు ప్రాధాన్యత ఇవ్వలేని స్థితి. గత కొంతకాలంగా కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. క్యాడర్ నుంచి నేతలు కేటీఆర్ కు దగ్గరయ్యారు. తన రాజకీయ వారసత్వం కేటీఆర్ కు ఇవ్వాలని భావించి అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ కేటీఆర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. అప్పుడే అందరికీ వారసత్వం విషయంలో కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. బహుశ కవితకు కూడా అప్పుడే అర్థమయి ఉండాలి. కానీ ఇన్నేళ్లు ఆగి ఇప్పుడు రివర్స్ అయ్యారంటే కేవలం రాజకీయమొక్కటే కాదనే వారు కూడా ఉన్నారు. అడ్డంగా దొరికారు ముందే తెలిసినా కేసీఆర్. బీజేపీతో బీఆర్ఎస్ ను విలీనం చేయాలన్న ప్రతిపాదనను తాను వ్యతిరేకించినందునే తనపై పెయిడ్ ఆర్టిస్టుల చేత కొందరు అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ కవిత ఫైర్ అయ్యారు. ఇంతకీ కవిత ఏం ఆశిస్తున్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ అధినేత. ఆయనతో నేరుగా కలసి చెప్పుకునే అవకాశం ఉంది. ఒకవేళ చెప్పినా కేసీఆర్ కవిత ప్రతిపాదనలకు అంగీకరించకపోయి ఉండాలి. అందుకే కవిత బహిరంగంగానే తన సోదరుడు కేటీఆర్ పై నేరుగా బాణాలు గురిపెట్టారని అనుకోవాలి. కేసీఆర్ కు కూడా ఇది ముందే తెలిసి ఉంటుంది. కవిత తాను స్పష్టంగా లేఖల ద్వారా తెలియజేసినప్పుడే కేసీఆర్ కు అర్థమయి దానిని మొదట్లోనే తుంచి వేసే ప్రయత్నం చేయాల్సింది. కానీ కల్వకుంట్ల కవిత నుంచి ఇలాంటి రియాక్షన్ రాదని గులాబీ బాస్ ఊహించి ఉండవచ్చు. . అయితే బీఆర్ఎస్ లో అన్నా చెల్లెళ్ల వివాదం కారు పార్టీ క్యాడర్ లో అయోమయం నెలకొంటుంది. సహజంగా కేటీఆర్ వైపు కేసీఆర్ మొగ్గు చూపే అవకాశాలున్నాయి. కేటీఆర్ ను కాదని కవిత వైపు కేసీఆర్ చూడకపోవచ్చని కూడా అంటున్నారు. మేనల్లుడు హరీశ్ రావు నుంచి ఈ ప్రమాదం ఎప్పుడైనా వస్తుందని భావించిన కేసీఆర్ కు కుమార్తె నుంచి రావడం మింగుడుపడని విషయమే. ఇద్దరినీ కలసి కూర్చోబెట్టి కేసీఆర్ రాజీ ప్రయత్నం చేసినా అది అతుక్కోలేనంత దూరం వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు వచ్చిన కష్టం మామూలుది కాదు. వదిలేసేది కాదు. కవితను ఇలానే వదిలేస్తే ఆమె చేసే వ్యాఖ్యలు పార్టీని మరింత డ్యామేజ్ చేస్తాయి. అందుకే కేసీఆర్ ఏం చేయనున్నారన్నది ఇప్పుడు గులాబీ పార్టీలో జరుగుతున్న చర్చ. మరి ఏం జరుగుతుందన్నది చూడాలంటే కొంత సమయం వెయిట్ చేయక తప్పదు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఏర్పాటు

**రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న**

**రాష్ట్ర చైర్మన్‌గా అన్వోజు వెంకటేష్**

**వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నకరికంటి కిరణ్**



కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడి పాడి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అనూవొజు వెంకటేష్ అన్నారు, హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత స్టాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ ధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ లొ కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందని, పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని, కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలుపుకోవాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు, ఈ సందర్భంగా కమిటీని ప్రకటించారు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న, ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నకరికంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోండ్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిలుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్, సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు, కోల వెంకట్, సన్నీ సందీప్, సంయుక్త కార్యదర్శిలుగా గుడాల సత్యనారాయణ, పందిరి సైదులు, సిద్దిపేట శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిలుగా మోతె రమేష్,గంగాధర్ నాయక్,పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికారులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అమ్రాస్ చిట్టిబాబు, డోంగ్రి సంతోష్,గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులను ఎన్నుకొన్నారు.




## రామచంద్ర జ్యువెలర్స్ ప్రారంభోత్సవం

**పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గాయత్రి సంక్షేమ సంఘం బోడుప్పల్**

వాయిస్ టుడే న్యూస్, మే 30 మేడిపల్లి : శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం బోడుప్పల్ సంఘం ఉపాధ్యక్షులు పోతకనూరి సంతోష్ చారి, రామచంద్ర జువెల్లరీ షాప్ ఓపెనింగ్ సందర్భంగా శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం బోడుప్పల్ సంఘం అధ్యక్షులు బుజ్జోజు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి అలుగోజు నరసింహ చారి, కోశాధికారి ఉప్పల శ్రీహరి చారి, గౌరవాధ్యక్షులు కాసోజు కృష్ణ బ్రహ్మచారి, వడ్ల ముత్యమాచారి, సలహాదారులు కొప్పోజు రాములు చారి, తిప్పర్తి విష్ణు చారి, మరియు రాష్ట్ర నాయకులు మండల నాయకులు మరియు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని సంతోష్ చారి కి శుభాకాంక్షలు తెలిపారు.



## జీడిమెట్ల వెంకటేశ్వర కాలనీలో నీటి సమస్యలపై స్పందన

**సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన బీజేపీ నేత చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి**

కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ(వెస్ట్)లో మంచి నీటి లో మురికి నీరు కలుస్తున్నాయని కాలనీ వాసులు తెలియజేయడంతో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి మంచి నీటి ని పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను కోరి తదుపరి నూతనంగా శాంక్షన్ అయి నిర్మాణం లో రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్ ను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో సతీష్ చక్రవర్తి, అంజనేయులు,నరేంద్ర, ప్రదీప్, సిద్ధిరాములు,రవీంద్ర,బాలరాజ్ యశ్వంత్, మహేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం హబ్సీగూడ డివిజన్ పరిధిలోని మధు రా నగర్ లో కోటి 7 రూపాయల నిధులతో అలాగే 40 లక్ష రూపాయల నిధులతో బృందావన్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రావు,కాలని వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు

**:- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి**


**ఉప్పల్ హిల్స్, శ్రీ సాయి కాలనీ అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు**

**నిధుల మంజూరు పత్రాలను అందచేసిన**
**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ హిల్స్, శ్రీ సాయి కాలనీ అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు మంజూరయ్యాయి. మంజూరి పత్రాలను అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఉన్నారు. దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని కాలనీలలో సీసీ రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని ఉప్పల్ హిల్స్, శ్రీ సాయి కాలనీ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం ఉప్పల్ హిల్స్ , కురుమ నగర్, శ్రీ సాయి కాలనీ వాసులకు మంజూరు పత్రాలను మందుముల పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, పి రామచందర, గోవిందు,మహేందర్, అనిత,సుధాకర్ రెడ్డి , టి విజయ సింగ్,సత్యనారాయణ చారి, అక్కు రవి,నాగరాజు, శ్రీనివాసు, నాగరాజు యాదవ్, వెంకటేష్, చందు , విమల్ ,హుస్సేన్ ఇతరులు పాల్గొన్నారు.

# నోటీసులు ఇచ్చే కూల్చినం... ఏసీపీ టౌన్ ప్లానింగ్

జూబ్లీహిల్స్ 30 మే (వాయిస్ టుడే): యూసుఫ్‌గూడా జిహెచ్ఎంసి సర్కిల్ 19 ఆఫీస్‌లోని కాంగ్రెస్ నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.. వారు మాట్లాడుతూ ఇల్లు కూల్చేతప్పుడు నోటీసు ఇవ్వకుండానే బిల్డింగ్ లు కూల్చి వేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ఎలా అని ప్రశ్నించారు.. ఏసీపీ మాట్లాడుతూ.. స్థానికంగా నాయకులు ఫిర్యాదు మేరకు కూల్చినమని ఇచ్చిన నోటీసులు తీసుకున్న కూడా నెగ్లెక్ట్ చేయడంతో కూల్చామని తెలిపిన టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసీద.. పార్టీలకు అతీతంగా సర్దార్ కుటుంబానికి అండగా నిలిచి టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసిద ను కలవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు..ఇల్లు కూల్చిన విధానంపై కంప్లైంట్ ఫిర్యాదు ఎవరు చేశారని ఎవరు చెప్తే కూల్చారని వివరణ అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ సికింద్రాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఖాసీం అలీ.జూబ్లీహిల్స్ యూత్ ప్రెసిడెంట్ ఖలీద్.దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.బోధ రాంచందర్.. డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ యూత్ మనోజ్ కుమార్..కాంగ్రెస్ సీనియర్.. లీడర్స్.. నయీమ్.అజ్జు..ఇతరులు పాల్గున్నారు.






## అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేస్తాం

**- బి.ఆర్.ఎస్. పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద**

కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లోని అంబీర్ చెరువును అభివృద్ధి మరియు పరిరక్షణ పనులపై సమీక్ష కోసం బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద మరియు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సంబంధితశఖా అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు అభివృద్ధి పనులపై సమీక్ష.ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రగతి నగర్ నుండి వచ్చే మురికి నీటిని అంబీర్ చెరువులో కలవకుండా డైవర్షన్ చేసి శంషిగూడ ఔట్ లెట్ లో కలిపి చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, దీని కోసం రూ.90 లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళికను త్వరగా చేపట్టి, రానున్న వర్షాకాలం లోపే నిర్మాణం పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.అలాగే చెరువు నీటి నిల్వ సామర్థ్యం, శుభ్రత, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.ముఖ్యంగా అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేయాలని వారు తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన నిధులు, అనుమతుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి.ఈ.ఈ. నరేంద్ర, ఏ.ఈ.ఈ. లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత ప్రకాష్, శిల్పా మరియు స్థానికులు పాల్గొన్నారు.



## ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.పార్టీ విప్ కె.పి.వివేకానంద**

కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే) ప్రజలకు మరింత దగ్గరగా ఉండే లక్ష్యంతో గౌ. ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద తన నివాసంలో ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు ప్రజలతో అందుబాటులో వుంటారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలు, బస్తీల నుండి ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు సూచించిన సమస్యల్లో ప్రధానంగా రోడ్డు మరమ్మతులు, డ్రైనేజ్ సమస్యలు, పింఛన్ దరఖాస్తులు, ఆరోగ్య బీమా సేవలు మొదలైనవి ఉన్నాయి. ఎమ్మెల్యే వాటిని ఓర్పుతో విని సంబంధిత శాఖాధికారులకు వెంటనే సమాచారం ఇచ్చి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తనకు నేరుగా తెలియడం వల్ల వెంటనే స్పందించగలుగుతున్నానీ, తన ఇంటి తలుపులు ప్రజలకు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని, సేవే నా లక్ష్యం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం నాయకులు-సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే చెప్పడానికి అవకాశం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు.




## గద్దర్ ఫిలిం అవార్డులను రద్దు చేయండి

**తెలంగాణ సినిమా వేదిక (టీసీవి) డిమాండ్**

కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): శుక్రవారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సినిమా వేదిక ఆధ్వర్యంలో గద్దర్ పేరిట ప్రకటించిన అవార్డ్స్ అంశం పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ సినిమా వేదిక కో కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో టి సి వి అధ్యక్షులు తుమ్మల ప్రాపుల్ రామ్ రెడ్డి, సినీ దర్శకులు ఎండి రఫీ, సీనియర్ జర్నలిస్ట్ స్కై బాబా, టి సి వి రాష్ట్ర కన్వీనర్ లారా, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు సుధాకర్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు ఆంధ్ర పెద్దల కనుసనల్లో జరిగింది, 2014 నుండి చేసిన అవార్డుల ఎంపిక సరైంది కాదు, గద్దర్ ఫిలిం అవార్డులను వెంటనే రద్దుచేసి, కమిటీ వేసి తెలంగాణ సినిమాలకె గద్దర్ ఫిలిం అవార్డులు ఇవ్వాలని వక్తలు డిమాండ్ చేశారు.సినిమా అవార్డు ఎంపికలో ఆంధ్ర వాళ్ళు ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.తెలంగాణ కవులు కళాకారులు, సినిమా రచయితలు , ఆర్టిస్టులు అందరూ తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు తెలంగాణ సినిమా రంగం విభజన జరగలేదని, తెలంగాణ ఫిలిం ఛాంబర్ కు కోరలు లేకుండా చేశారని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోతే తగు గుణపాఠం చెబుతామని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమం లో మురళీధర్ దేశపాండే, పంజాలా శ్రవణ్ గౌడ్, రవి,హరి, అరుణ, సుజి, ప్రసాద్, బాలు నాయక్ నర్సిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 31 మే 2025



## మణికొండ పీఎం శ్రీ మండల పరిషత్ పాఠశాల సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

రాజేంద్ర నగర్.. 30 మే( వాయిస్ టుడే) : మణికొండ మండల పరిషత్ పాఠశాలలో పీఎం నిధులతో సీసీ కెమెరాలు మంజూరు కావడంతో శుక్రవారం రోజున మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి . మాజీ ఫ్లోర్ లీడర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశథ్ నాయక్.మరియు ఉపాధ్యాయులు నాయకులు సీసీ కెమెరాలు ప్రారంభించారు..

## సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్‌గా డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ నియామాకం



హైదరాబాద్, మే30(వాయిస్ టుడే) : సంవిధాన్ బచావో కార్యక్రమ కమిటీ (రాజ్యాంగ పరిరక్షణ కమిటీ) చైర్మన్ గా మున్నూరుకాపు ముద్దుబిడ్డ, ప్రముఖ వైద్యాన్ని నిపుణులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ నియమితులు కావడం పట్ల "మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి" అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు పుంజాల దత్తమూర్తి, ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్, కట్టెల సుభాష్ అభినందనలు తెలిపారు. అటు వైద్యరంగంలో ఇటు రాజకీయరంగంలో రాణిస్తున్న డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ మున్నూరు కాపులకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి సభ్యులు ఆకాంక్షించారు.

## క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, మే 30(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజక వర్గ కార్పొరేటర్ లతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారని, వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారని వారికి అండగా ఉండాలని తెలిపారు...బీఆర్ఎస్ పరిపాలనలో కేసీఆర్ నాయకత్వంలో ఎపుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందఅన్నారు. ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు...ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా...కార్పొరేటర్లు... ముద్దమ్ నరసింహ యాదవ్,ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్,జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు..మందడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ పగడాల బాబురావు పాల్గొన్నారు..




## సిఐటియు రాష్ట్ర నూతన కార్యాలయం శ్రామికవర్గ పోరాటాలకు కేంద్రం: తపన్ సేన్

సికింద్రాబాద్, మే 30(వాయిస్ టుడే): సిఐటియు తెలంగాణ రాష్ట్ర నూతన కార్యాలయం కా.ఎన్.వి. భాస్కరరావు స్మారక కేంద్రం శుక్రవారం రోజు ముషీరాబాద్ లోని రీసాలగడ్డ ఎస్ఆర్కె నగర్ లో సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి కా. తపన్ సేన్ ప్రారంభించారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు గా సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపన్ సేన్ మాట్లాడుతూ సిఐటియు కార్యాలయం మొత్తం కార్మికుల వద్ద నుండి వసూలు చేసిన నిధితోనే కట్టడం, కార్మికులు కూడా ఆ రకంగా నిధి ఇవ్వడం మరింత అభినందనీయమని అన్నారు. దేశంలో పాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజలు, కార్మికుల మధ్యన కుల, మత అంశాలను క్యాంపెయిన్ చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నాయని, అలాగే కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో దాడి చేస్తున్నారని అన్నారు. అందుకే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చి అమలుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, కార్మిక సంఘాలు ఆటంకం లేని ఉత్పత్తి కేంద్రాలను పెట్టుబడిదారులకు, పరిశ్రమ యజమానులకు ఇవ్వాలని కేంద్రం ప్రయత్నిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు కలిసి ఉమ్మడిగా మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. దేశంలో ఏర్పడ్డ పరిస్థితుల వల్ల సమ్మెను జూల్కె 9కి వాయిదా వేశామని అన్నారు. ఈ సమయాన్ని పూర్తిగా వినియోగించుకొని ఆ సమ్మెలో కార్మికవర్గం మొత్తం పాల్గొనేలా చూడాలని, తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఆందోళనా, పోరాటాలకు సిఐటియు రాష్ట్ర కార్యాలయం కేంద్రంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కా.చుక్క రాములు అధ్యక్షత వహించిన సభ లో సిఐటియు బి.వి. రాఘవులు, కె. హేమలత, ఎం. సాయిబాబు, ఆర్. లక్ష్మయ్య, ఎస్. వీరయ్య, ఆర్. సుధాభాస్కర్, సిఐటియు ఆంధ్రప్రదేశ్ నాయకులు, ఉమ్మడి రాష్ట్ర నాయకులు సిహెచ్. నర్సింగరావు, ఎం.ఎ. గఫూర్ , సిహెచ్. నర్సింగరావు, ఎం. ఎ. గఫూర్, ఎస్. వీరయ్య, ఆర్. సుధాభాస్కర్, పాలడుగు భాస్కర్, వంగూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





### హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్
### కంటి పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్: మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి) : మానవసేవే మాధవసేవగా భావించి సామాజిక దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఓల్డ్ బోయిన్పల్లి లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ పాలిశెట్టి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదినము సందర్భంగా మెడిక్యూర్, వాసన్ ఐ కేర్ వైద్యుల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ. మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి వైద్య చికిత్స కోసం సహాయం అందించడం గొప్ప విషయమని అన్నారు. పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా ఇంటి వద్దకే వైద్యం అనే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత కొన్నాళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 300 మందికి ఉచితంగా హృదయ, కంటి, పీడియాట్రిక్ గైనకాలజీ విభాగాలకు చెందిన పరీక్షలతోపాటు,బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సేవ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా పేద మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో యూత్ కాంగ్రెస్ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. బస్తీ వాసులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండగుల యాదగిరి, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ పాలిశెట్టి, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అరవింద్ కిషోర్ నాయుడు, అరవింద్ గౌడ్, పవన్ కుమార్, శేఖర్ తరుణ్,అరుణ్ మంగిలిపల్లి తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి గడ్డం శ్రీనివాస్

### తెలంగాణ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

సికింద్రాబాద్, మే 30(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన వ్యక్తి గడ్డం శ్రీనివాస్ అని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం వి ఎస్ టి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాధి జే బి రాజు ఆపరేషన్ ఈ డి మునిశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ సెక్షన్ మేనేజర్ వెంకన్న, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి ఉషాదేవి, రిటైర్డ్ కృష్ణ కాంత్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, చైర్మన్ రాజయ్య నాయక్ తదితరులు హాజరై గడ్డం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగిగా తన విధులు నిర్వహిస్తూ సమాజంలో ఆర్థిక సామాజికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బలహీనవర్గాల ఉద్యోగుల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేశారని కొనియాడారు. వారి సమస్యల సాధనకై ఉద్యమాలు చేస్తూనే అంచలంచలుగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా ఎదిగి బలహీన వర్గాల ఆపద్బాంధవుడిగా నిలిచాడని అన్నారు. ఆయన సేవలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుంటారని రిటైర్డ్ అయినా కానీ గడ్డం శ్రీనివాస్ తమ అమూల్యమైన అనుభవాలను ఎప్పటికప్పుడు కార్మికులకు అధికారులతో పంచుకోవాలని కోరారు.

## శ్రమ జీవుల కెరటం పుస్తకావిష్కరణ



సికింద్రాబాద్, మే 30(వాయిస్ టుడే): కార్మికుల ఉద్యమాలకు నిలువుటద్దం శ్రమ జీవుల కెరటం పుస్తకం అని భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామలి ఐలన్న తెలిపారు. శుక్రవారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రమ జీవుల కెరటం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కామలి ఐలన్న, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు నాలి గంట శరత్, హాజరై పుస్తకావిష్కరణ గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో భవన నిర్మాణాల రంగాల సంఘంలోని రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకుల వివిధ హోదాల్లో పని చేసిన కార్మికుల బయోగ్రఫిని రాసి ఈ పుస్తకంలో పొందుపర్చామన్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా ఈ సంఘంలో పని చేసిన వారు అకాల మరణాలు పొందిన వారి బయోగ్రఫీ ఈ పుస్తకం లో ఉంటుందన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల ఇన్సురెన్సు నష్టపరిహారం వస్తుందంటే అమర కార్మికుల ఉద్యమాల వల్లనే 1996 చట్టం వచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు న్యాయం జరుగుతుందని, దానికి అనేక మంది కార్మికులు కుటుంబాలకు దూరమై శ్రమించి, ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. సమాజంలో జరుగుతున్న అసమానతలకు సంబంధించి గానీ, పెట్టుబడిదారుల విధానానికి వ్యతిరేకంగా గానీ అనేక అంశాల్లో పోరాడిన కార్మికులను గుర్తించుకోవడం మా బాధ్యత అని అన్నారు. ఇలాంటి కార్మికులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు పాటల రూపంలో కానీ, వ్యాసాల రూపంలో గానీ వారి జీవిత చరిత్రలను మేము బతికున్నన్ని రోజులు వారి త్యాగాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటీ ఉద్యమకారుడు నల్లిగంటి శరత్, సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్, కోశాధికారి తాటికొండ మధు, ఉపాధ్యక్షులు పిల్లి హరిచంద్రన్న, ఎస్కె.అలీ, కార్యదర్శి కుమారస్వామి, ప్రచార కార్యదర్శులు వేములకొండ సంపత్, పిల్లి సూర్యం, కార్యవర్గ సభ్యులు మైస సాంబయ్య, మోటి పారయ్య, పెద్దపల్లి సూరయ్య, కొమురయ్యతో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలి

### జాబ్ నోటిఫికేషన్ విడుదల విడుదల చేయాలి...
### రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య....
### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి....
### ఉద్యోగ జేఏసీసీ నాయకుడు మోతులాల్ నాయక్...



సికింద్రాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారిని ఆదుకోవాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఇందిరా పార్కు వద్ద తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మోతిలాల్ నాయక్ అధ్యక్షతన హాలో నిరుద్యోగి చలో ధర్నా చౌక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం గ్రూప్ 2 పోస్టులు 2000 గ్రూప్ 3 5000 పోస్టుల తో తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్లో రావాల్సిన ఇంజనీరింగ్ నోటిఫికేషన్లు ఇంకెప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. 1000 డిప్యూటీ సర్వే పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు విఠల్, పృథ్వీరాజ్, ప్రసన్న హరికృష్ణ కుమార్, తొలి వెలుగు రఘు లు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకుంది నీళ్లు నిధులు నియామకాల కోసమేననీ, వచ్చిన తెలంగాణలో నియామకాలు చెప్పకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అబద్ధాల మూటను కూడగట్టు కుంటుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు నోటిఫికేషన్ను జారీ చేయకుండా, 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అంతేకాకుండా మొత్తం లక్ష అరవై వేల ఉద్యోగాల ఇచ్చామని బూటకపు మాటలు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. నిరుద్యోగుల జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తేదీ వరకు జాబ్ క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాల్సిన 13 నోటిఫికేషన్లు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఢిల్లీలోని రాజీవ్ గాంధీ ఇంటి దగ్గర వెయ్యి మందితో కలిసి మహా ధర్నాను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతేకాకుండా రాష్ట్రమంతట నిరుద్యోగ జేఏసీ లతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# రైల్వే అధికారులతో ఈటల రాజేందర్ సమీక్ష

## పట్టాలు దాటుతూ మరణాలు, శాశ్వత పరిష్కారానికి సూచనలు



సికింద్రాబాద్: రైలు పట్టాలు దాటుతూ ప్రతి ఏడు వందలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారనీ, ఈ మరణాలకు శాశ్వత పరిష్కారం గూర్చి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ రైల్వే అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక రైల్వేలైన్లు, రైల్వేస్టేషన్లు ఉన్నాయనీ, దేశం నలుమూలలకు వెళ్ళే రైళ్లు ఈ ప్రాంతం గుండానే ప్రయాణిస్తున్నాయనీ, అవసరం ఉన్న ప్రతి చోట రైల్వే అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని కోరారు. సికింద్రాబాద్ లో నిర్వహించిన ఈ సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు, పలు నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా మనుషులు దాటడానికి ఎక్కువ సంఖ్యలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని సూచించారు. ఇవి లేకపోవడం వల్లనే పట్టాలమీద నుండి దాటుతూ చనిపోతున్నారనీ, రైళ్ల సంఖ్య పెరగడం, రైళ్ల స్పీడ్ పెరగడం, స్పీడ్ అంచనా వేయలేక మునుపటి లాగానే దాటేస్తామనే అతి విశ్వాసంతో రైళ్ళకింద పడుతున్నారనీ అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ రైళ్ళను చూసుకోక పోవడం.. చెవుల్లో ఇయర్ ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ హార్న్ కొట్టిన వినకపోవడం వంటి కారణాల వల్ల మరణాల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ బ్రిడ్జులు సరిపోయెన్ని నిర్మాణం చేసిన తర్వాత.. ఆక్సిడెంట్స్ నివారణ కోసం శాశ్వత పరిష్కారంగా రైల్వే ట్రాక్ పక్కన ఫెన్సింగ్ వేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేకపోయినా రైల్వే, కేంద్ర నిధులతో ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు.

నెల రోజుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న రైల్వే లైన్ల పై పూర్తిస్థాయి స్టడీ నిర్వహించి రిపోర్ట్ ఇస్తామని అధికారులు తెలియజేశారు. కేంద్రమంత్రి నుంచి కూడా తగినన్ని నిధులు తీసుకురావాలని అభ్యర్థించారు. నిధులు కచ్చితంగా తీసుకురావడానికి కృషి చేస్తాను అని ఈటల రాజేందర్ తెలిపారు. ఫతేనగర్ లో 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్ఓబి ఎక్కి దిగటానికి కట్టిన మెట్లు కూలిపోయి ఇద్దరు జార?ండ్ వాసులు తీవ్రంగా గాయపడ్డారనీ, ఫతేనగర్ వైపు కనీసం టికెట్ కౌంటర్ కూడా లేదనీ, గేటు కూడా బంద్ చేసి పెట్టారనీ, దీనివల్ల వేలమంది ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. దీనిపై డిఆర్ఎం తోపాటుగా, సేఫ్టీ ఆఫీసర్ ఇతర రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాను. వెంటనే ఐరన్ మెట్లు నిర్మాణం, గేటు ఓపెన్ చేయాలని కోరామని తెలిపారు.

రైల్వే వేగన్లు, కోచ్‌లు నిలిపి ఉన్న ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో పలు ప్రాంతాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి.. నాలా నిర్మాణం చేయాలని కార్పొరేటర్ దీపిక రిప్రజెంటేషన్ ఇచ్చారు. రైల్వే పరిధిలో తప్ప బయట నిర్మాణం చేయలేమని అధికారులు చెబుతున్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, రైల్వే అధికారులతో సమన్వయంగా పనిచేసి నాలా నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకుంటామని ఈరోజు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

వినాయక నగర్, షఫీల్ గూడ, అల్వాల్, బొల్లారం, వెంకటాపురం ప్రాంతాలలో ఆర్ యు బి, ఆర్ ఓ బిల నిర్మాణం కోసం 90 శాతం సమస్యలు పరిష్కారం అయ్యాయనీ, త్వరలో వీటన్నిటికీ భూమి పూజ చేసుకునే పనులు ప్రారంభిస్తామని ఈటల రాజేందర్ తెలిపారు.

బానుక నర్మద మాట్లాడుతూ బొల్లారం రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైళ్లు నిలపాలని, లోకల్ ఏంఏంటిఎస్ ట్రైన్ లు మరి కొద్దిసేపు నడిచేలా చూడాలనీ వారు ఎంపీ దృష్టికి అలాగే రైల్వే అధికారుల దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీని పైన సానుకూల స్పందన లభించిందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం బ్రతేష్ కుమార్ జైన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్పిఎఫ్ ఎస్పి అరోమాసింగ్, సీనియర్ డిసిఎం శఫాలీ, సీనియర్ కోఆర్డినేటర్ రామారావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌యూఏఎల్ఎస్ వీసీగా ప్రొఫెసర్ జీబీ రెడ్డి

### ప్రశంసించిన ఓయూ విసి



సికింద్రాబాద్: కేరళలోని కొచ్చి నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్ లీగల్ స్టడీస్ (ఎన్‌యూఏఎల్ఎస్) ఉపకులతిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయకళాశాల సీనియర్ అధ్యాపకుడు ఆచార్య జి.బి.రెడ్డి నియమితులు కావడం పట్ల ఓయూ వీసీ కుమార్ మొలుగరం, రిజిస్ట్రార్ ఆచార్య నరేశ్‌రెడ్డి, వీసీ ఓఎస్డీ ఆచార్య జితేందర్‌కుమార్ నాయక్ లు హర్షం వ్యక్తంచేశారు. జీబీ రెడ్డికి దక్కిన గౌరవం యూనివర్సిటీకి గర్వకారణమని అభినందనలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ లాకాలేజీలో న్యాయవిద్య, పరిశోధన, సంస్థాగత అభివృద్ధిలో ప్రొఫెసర్ జి.బి.రెడ్డి విశేష కృషి చేశారని వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం కొనియాడారు. విద్యారంగంలో సుదీర్ఘమైన ప్రయాణంలో జి.బి.రెడ్డి అనేక కీలక హోదాల్లో పనిచేశారని గుర్తుచేశారు. ఓయూలోని ప్రొఫెసర్ జి.రాంరెడ్డి దూరవిద్యాకేంద్రం సంచాలకుడిగా, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన డీపీఐఐటీ పరిధిలోని ఐపీఆర్ చైర్ ప్రొఫెసర్‌గా సేవలందించారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్ఎల్‌బీలో రెండు స్వర్ణపతకాలు, ఎల్ఎల్ఎంలో ఒక స్వర్ణపతకం సాధించిన ఘనత ప్రొఫసర్ జి.బి.రెడ్డిది. అలాగే 1999లో సుప్రీంకోర్ట్ అండ్ కాన్స్‌స్టిట్యూషనల్ లా ఆఫ్టర్ 1980 అనే అంశంపై పరిశోధన చేసి, ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ప్రొఫెసర్ జి.బి.రెడ్డి దార్శనికత కలిగిన నాయకత్వంలో ఎన్‌యూఏఎల్ఎస్ మరింత అగ్రపథంలో ముందుకు సాగుతుందని ఓయూ అధ్యాపకులు, ఉద్యోగులు విశ్వాసం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఎన్‌యూఏఎల్ఎస్ ఇంఛార్జి వీసీగా కేరళ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సిరిజగన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతస్థాయి ఎంపిక కమిటీ ప్రొఫెసర్ జి.బి.రెడ్డిని వీసీగా నియమించాలని సూచించగా కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ జమ్దార్ ఆమోదం తెలిపారు.

## అలుగు వర్షిణిని విధుల నుండి తొలిగించాలి

### ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు




సికింద్రాబాద్: గురుకులాల పాఠశాలలో విద్య కోసం వచ్చిన పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పై నీచంగా మాట్లాడుతూ టాయిలెట్స్ కడుకోవాలని విద్యార్థుల్ని ఉద్దేశించి గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి మాట్లాడం నిజంగా సిగ్గు చేటనీ, వెంటనే ప్రభుత్వం అలుగు వర్షిణి ని విధుల నుండి తొలిగించాలనీ ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు డిమాండ్ చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. చదువుకోవాలని వచ్చిన పిల్లలతో టాయిలెట్లు కడిగిపించడం అనేది విద్యా వ్యవస్థపై తీరని మచ్చ అని ఆ వ్యాఖ్యల పై రాష్ట్ర ప్రభుత్వము ఆమె పై చర్యలు తీసుకోకపోవడం, గురుకాలాల్లో చదివే విద్యార్థుల పై ఉన్న చిత్త శుద్ధి పట్ల యావత్తు విద్యార్థి లోకానికి అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదివే గురుకులాల పై శ్రద్ధ చూపెట్టక తగిన సిబ్బంది నియమించిక పోగా అనేక మంది గురుకుల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ఎలాంటి చర్యలు తీసుకోక పోగా విద్యార్థులను ఉద్దేశించి అధికారులు ఈ విధంగా మాట్లాడినా ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేటనీ అన్నారు. ఇది పేద విద్యార్థులపై జరుగుతున్న దౌర్జన్యం గా భావిస్తున్నామని తక్షణమే బాధ్యులను విధుల్లో నుండి తొలిగించాలనీ డిమాండ్ చేశారు.

# వైశ్య అచీవర్స్ అవార్డ్స్ ప్రధానం



హైదరాబాద్: వైశ్య అచీవర్స్ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలు అన్వయ కన్వెన్షన్ లో వైశ్య అచీవర్స్ ఆవార్డ్స్ చైర్మన్ మడిపడిగె రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, బండారు సుబ్బారావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, పద్మశ్రీ బ్రహ్మానందం, సినీనటి ఐశ్వర్య రాజేష్, విశిష్ట అనంద్, వర్చుసా వెంకట్, కులకర్ణి, మణిదీప్ తదితరులు పాల్గొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలంంచిన వైశ్య ప్రముఖులను వైశ్య అచీవర్స్ అవార్డ్స్ తో ఘనంగా సత్కరించి అభినంంచారు. ఆయా రంగాలకు చెంన 18 మం ప్రముఖులు అవార్డులను అందుకున్నారు. వైశ్య అచీవర్స్ అవార్డుల కమిటీ డైరెక్టర్స్ ఎం.నరేష్, నీలిమా, జి.కళ్యాణి, పి.శివకుమార్, సతీష్, సంతోష్, రవి, జగన్, ఆనంద్, సునిల్. తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 2 కల్లా హామీల్ని అమలు చేయక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి

సికింద్రాబాద్: ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2 కల్లా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హామీలను అమలు చేయని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల సెయింట్ ఆక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ప్రొఫైల్ రాంరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రోజు తెలంగాణ ఉద్యమ కారుల జుయింట్ యాక్షన్ కమిటి అద్వార్వంలో రాష్ట్రవ్యాపిత పిలుపు మేరకు నగరంలోని ముశీరాబాద్, హిమయత్నగర్ , ఉప్పల్ తహసిల్దార్ లకు తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం అదుకోవాలనీ, ఉద్యమకారులకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని పలు డిమాండ్లతో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల పపుల్ రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు కావస్తుందని, గత పభుత్వం తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన పులు హామీలను అమలుచేసే పరిస్థితి కనబడటం లేదనీ ఆవేదన వెలిబుచ్చారు. టి యు జేఏసీ అద్వర్యం లో రాష్ట్ర వ్యాపితంగా పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని చెప్పారు. జున్ 2 వరకు తెలంగాణ ఉద్యాను కారుల గురించి ప్రకటన చేయాలని లేని ఎడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు జె ఎ సి రాష్ట్ర నాయకులు చంద్రన్న ప్రసాద్, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ మోహన్ జైరాగి, టి యు జెఎసి వైస్ చెర్మన్ సుజ స్వరూప, లలిత, సుచరత రవి, హరి, కురు మయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




## జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ పరిధి కార్పొరేటర్లతో మాన్సూన్ ప్రిపరేటరీ సమావేశం

సికింద్రాబాద్ : జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ పరిధిలోనీ కార్పొరేటర్ లతో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, హైదరాబాదు నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లు మాన్సూన్ ఎమర్జెన్సీ ప్రిపరేటరీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వర్ష కాలం లో నీ సమస్యలు వివరించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర రోడ్ల రిపేర్ల ప్రాధాన్యత, నాళాల వద్ద పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు, డిప్యూటీ మేయర్ క్రమశిక్షణతో పాటు సమగ్ర అభివృద్ధి కోసం సంయుక్తంగా పనిచేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. వర్షపు సమయం లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్ లో ఉన్న నాళాల పనులను త్వరగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. అందరికీ సహకారాన్ని అందించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పరిధి లోని కార్పొరేటర్లు , జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల వైద్య సేవలకు పద్మారావు గౌడ్ సహకారం

సికింద్రాబాద్: అనారోగ్యంతో లాలాగూడ నివాసి వసంత, తుకారం గేట్ నివాసి మణెమ్మ లు సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారికి రూ.మూడు లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందించారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి...

సికింద్రాబాద్: లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చెప్పారు. స్కానింగ్ సెంటర్లో అర్హులైన డాక్టర్లు, అనుమతి పొందిన స్కానింగ్ మిషన్లు మాత్రమే ఉండాలని ఆయన సూచించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ.. ప్రి- కన్సెప్షన్, ప్రి- నేటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్(%ూజడ్రాచీఱ%-1994) చట్టము అమలుపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారం స్కానింగ్ చేయించుకున్న గర్భిణీ స్త్రీల వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేసి అదే రోజు ఆన్లైన్లో వారి వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, విద్యాశాఖ మరియు స్వచ్ఛంద సంస్థల సహకారముతో చట్టముపై అన్ని ప్రభుత్వ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలకు సంబంధించిన వివరాలు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 3366 కు ఫిర్యాదు చేయాలని వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటి, సహాయ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వందన, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, టి నరసింహ, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

### వ్యవసాయ జిల్లా అధికారి విజయనిర్మల

దంతాలపల్లి మే30(వాయిస్ టుడే):– దంతాలపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులలో శుక్రవారంనాడు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఫర్టిలైజర్ గోడౌన్స్ ను పరిశీలించి స్టాకు వెరిఫికేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా విత్తనాల అమ్మకం ప్రారంభమైనందున విత్తన డీలర్లు అందరూ తప్పకుండా రసీదులను రైతులకు అందించాలని,స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు మైంటైన్ చేస్తూ ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది.విత్తనాలు కొనుగోలు చేసే రైతులందరూ తప్పకుండా లైసెన్డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఇతర వ్యక్తుల వద్ద తీసుకోకూడదని తెలిపారు.ఈ తనిఖీ నిర్వహణలో మండల వ్యవసాయ అధికారి పి.వాహిని, వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్ పాల్గొన్నారు.



## పేద, మధ్య తరగతి ప్రజలకు వరం సీఎంఆర్ఎఫ్

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

### చికిత్స పొందిన వారికి అండగా నిలుస్తున్న సీఎంఆర్ఎఫ్

హనుమకొండ, వాయిస్ టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట టౌన్ 2వ వార్డుకి చెందిన వడ్లకొండ సాయి చరణ్ లివర్ సమస్య తో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి 45 లక్షల ఖర్చు చేసిన కూడ మరణించగా ఆ సమాచారం తెలియగానే ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సీఎం స్పందించి ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో మొదటి సారిగా గొప్ప ఆలోచనతో ఏకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 6 లక్షల రూపాయల మంజూరు చేయగా శుక్రవారం ఆ చెక్కును లబ్ధిదారునికి కుటుంబానికి ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు కు భాధిత కుటుంబసభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కిషోర్, టౌన్ మాజీ కౌన్సిలర్లు సమ్మేట్ట సుధీర్, మంచాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం త్వరగా తరలించి రైతులకు సహకరించాలని ఐకెపి నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్

దంతాలపల్లి మే30(వాయిస్ టుడే):– దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలోని ఐకెపి సెంటర్ ను అదనపు కలెక్టర్ విరబ్రహ్మ చారి శుక్రవారంనాడు ఆకస్మిక తనిఖీ నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి నిర్వాహకులు రైతుల ధాన్యాన్ని అతి త్వరగా తరలించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ మొదలైనందున వర్షాలకు ధాన్యం తడిస్తే రైతులు ఇబ్బందికి గురైతారు కాబట్టి త్వరత్వరగా ధాన్యం తరలించి రైతులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ఐకెపి నిర్వాహకులకు చూసించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని,వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దు...

### కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం..

### చిరు వ్యాపారులకు గులాబీ జెండా అండ

### మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



హనుమకొండ, వాయిస్ టుడే: రోడ్లపై కూరగాయలు అమ్మే వారి జీవితాలను కూల్చుతున్నారని.. చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దని మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హనుమకొండ చౌరస్తా వద్ద ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించిన నేపథ్యంలో వారిని వినయ్ భాస్కర్ శుక్రవారం కలిశారు. గత 15 ఏండ్లుగా చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నామని చిరువ్యాపారులు వినయ్ భాస్కర్ కు తెలిపారు. ఇటీవల పోలీస్, మున్సిపల్ అధికారులు తమ పొట్టకొట్టారని, వ్యాపార సముదాయాలను కూల్చారని కన్నీటి పర్యంతం అయ్యారు. తమకు న్యాయం చేయాలని వినయ్ భాస్కర్ తో తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ప్రేమ లేదని , తమ జీవితాలను ఆగం చేసిందని వాపోయారు. పిండి రమేష్ అనే చిరు వ్యాపారి జీవితం ఆగం అయ్యిందని, జీవనోపాధి కోల్పోయామని ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్నారని బాధిత కుటుంబం వినయ్ భాస్కర్ కు తెలిపారు. మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ కొన్ని ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని.. నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. అప్పులు తెచ్చి చిన్న వ్యాపారం చేస్తుంటే కూల్చివేతల కారణంగా అప్పుల పాలమయ్యామని మరో మహిళ తన ఆవేదన వ్యక్తంచేసింది.

అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ పేదలపై ప్రతాపం చూపుతోందని కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోమని ఎన్ని ఇబ్బందులు వచ్చిన కార్మికులకు అండగా ఉద్యమిస్తామన్నారు. చౌరస్తాలోని చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి నష్ట పరిహారం అందించాలని, చౌరస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొంత కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్ కాజీపేట నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను ధ్వంసం చేస్తు వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నారని, 2014 చిరు వ్యాపారుల చట్టం ఉన్నప్పటికీ చిరు వ్యాపారుల పొట్టకొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. చట్టాలపై అవగాహన లేని ప్రభుత్వం పేదల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయని మండిపడ్డారు. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీ జెండా వారికి అండగా ఉంటుందని వినయ్ భాస్కర్ భరోసానిచ్చారు. అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ల బృందం బాధితులతో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.




## దొంగతనానికి పాల్పడ్డ రౌడీషీటర్ అరెస్ట్

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 30 : మాట్వడ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ గా పేరు నమోదు కబడిన పానుగంటి సురేష్ అనే ఆటో డ్రైవర్ మద్యానికి జల్సాలకు బానిసై ఈ నెల 18, న అతని స్నేహితుడైన మెరుగు సంతోష్ కుమార్ మెడలో నుంచి దాదాపు 17 గ్రాముల బంగారు చైనును దొంగలించి రామన్నపేట కు చెందిన అతని స్నేహితుడు గొర్రె కార్తీక్ సహాయంతో ఆ చైను ను అమ్మి జల్సాలు చేద్దామనుకొని పిన్నావారి వీధిలో శుక్రవారం అమ్మబోతుండగా మాట్వడ పోలీసులు పట్టుకోవడం జరిగింది. వీరి వద్దనుండి 16.490 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసి నేరస్థులు ఇద్దరినీ జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ కేసులో చొరవ చూపిన కానిస్టేబుల్ విజయకాంత్, రాజేందర్,మరియు హోంగార్డు నాగేశ్వరరావు లను మాట్వడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి అభినందించడం జరిగింది.

## నూతన వధూవరుల ను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్



తొర్రూర్ వాయిస్ టూడే మే 30 : నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు లిగాల సందీప్–తేజస్విని (వర్షిత),నూతన వధూవరుల ను నెల్లికుదురు మండలం లో అమూల్య గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకల లో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు,మునిత,తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్–గౌడ్,మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్,కె.రాంబాబు,తదితరులు పాల్గొన్నారు,

# జాతీయ భద్రతకు విఘాతం కలిగించే విధంగా రేవంత్ వ్యాఖ్యలు

### బీజేపీ తొర్రూరు మండల మాజీ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్



తొర్రూరు, మే 30 వాయిస్ టుడే : జరిగిన జైహింద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా దురదృష్టకరమైనవని, జాతీయ భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి అని, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జాతికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ తొర్రూరు మండల మాజీ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ డిమాండ్ చేశారు.పహల్గావ్ ఉగ్ర దాడి తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ద్వంసం చేసి వంద మంది ఉగ్రవాదుల ను అంతం చేసి, ఉగ్రవాదుల ను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లోని 11ఏయిర్ బేస్ లను నేలమట్టం చేసి పాకిస్థాన్ కు కోలుకోలేని రీతిలో చావుదెబ్బ తీశారనిఈఘటనతో ప్రపంచం మొత్తం ఉలిక్కిపడి భారత్ వైపు చూసింది అని,ప్రతీ భారతీయుడు గర్వంగా ఫీల్ అవుతుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాత్రం ఆపరేషన్ సిందూర్ విజయాన్ని,మన త్రివిధ దళాల సత్తా ను తక్కువ చేస్తూ వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని, సాక్షాత్తు పాకిస్థాన్ ప్రధానమంత్రి భారత్ పై దాడులు చేయాలని అనుకునే లోపే భారత్ మాపై ఊహించని రీతిలో క్షిపణి దాడులు చేసి కోలుకోలేని నష్టం చేసింది అని, చావుదెబ్బ తీశారు అని చెబుతుంటే రేవంత్ రెడ్డి కేవలం రాహుల్ గాంధీ మెప్పు పొందడం కోసం దుర్మార్గంగా ప్రధాని నరేంద్ర మోడీ పై,మన త్రివిధ దళాల శక్తి సామర్థ్యాల పై అనుమానం రేకెత్తించేలా మాట్లాడడం తగదని, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420హామీలను అమలు చేయడం చేతకాక,మంత్రివర్గ విస్తరణ చేసుకునే దమ్ము లేక, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని,తీవ్ర మనోవేదన లోనై నోటికొచ్చినట్టు ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు హర్షించరని, తెలంగాణ ఆడపడుచుల తో విదేశీ అందాల భామల కాళ్ళు కడిగించి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని, పౌరుషాన్ని,పరాక్రమాన్ని అవమానించిన రేవంత్ రెడ్డి నుంచి ఇలాంటి జాతి వ్యతిరేక,ధేశ వ్యతిరేక వ్యాఖ్యలు తప్ప మరేమీ ఆశించలేం అని ఆరోపించారు.డిల్లీకి పోయి వచ్చిన ప్రతీసారి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నేతల నుంచి తనను తాను రక్షించుకోవడానికి గల్లీలో చిల్లర మాటలు మాట్లాతుంటాడని, రేవంత్ రెడ్డి కి పోయే కాలం దగ్గర పడిందని అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని పల్లె కుమార్ ఆరోపించారు.రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో గాడి తప్పిన పాలన,అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి మొలకెత్తి తీవ్రం గా నష్ట పోయిన రైతులను ఆదుకోవడం పై మరియు విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్నా ఇప్పటికీ పాఠశాలలో కనీస, మౌళిక సదుపాయాలు లేక కనీసం టాయ్లెట్స్, మంచినీరు కూడా లేక వెక్కిరిస్తున్న ప్రభుత్వ విద్యారంగం,ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ అందక గత ఏడాదిన్నర కాలంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలు తీర్చడానికి ధృష్టి సారిస్తే మంచిదని,నిరంతర అభివృద్ధి ప్రధాత భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించే స్థాయి,అర్హత రేవంత్ రెడ్డి కి లేదని, నరేంద్ర మోడీ పెద్ద శిఖరం అని,రేవంత్ రెడ్డి అందులో రవ్వంత మాత్రమే అని గుర్తుంచుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు.

# గల్ఫ్ కార్మికులకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఖతార్‌లోని లేబర్ క్యాంప్‌లను సందర్శించిన ప్రభుత్వ విప్**

**తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఖతార్ వెళ్లిన విప్**





వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: గల్ఫ్ కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లిన ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్ కు ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ శుక్రవారం ఖతర్ లోని లేబర్ క్యాంప్ లను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనో నిబ్బారాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన పలు పనులు అందులో భాగంగా గల్ఫ్ లో మరణించిన కార్మిక కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేసియా, ప్రవాసి ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల్ఫ్ సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన గల్ఫ్ అడ్వైజరీ కమిటీ గురించి వివరిస్తూ వారు ఇచ్చిన సూచనలు విని ఇంకా చేయాల్సిన విషయాలను రేవంత్ రెడ్డి తో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ ఇప్పుడు పెట్టబోయే సమావేశం లో చర్చించి దాన్ని ప్రభుత్వ హయంలో అమలు చేసే విధంగా చూస్తానని వారు చెప్పారు. గల్ఫ్ లో పనిచేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో వారి వెంట టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ళ రవి గౌడ్,గారు, టీపీసీసీ ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపెల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్ సౌదీ నుండి తేలు నరేష్, భూమేష్, నాగేష్, శేఖర్ పాల్గొన్నారు.



## ఆయిల్ పాం సాగు రైతుకు వరం మంత్రి పొన్నం

**ఆయిల్ పాం రైతులకు కార్పోరేషన్ అండగా ఉంటుంది: చైర్మన్ జంగా**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఆయిల్ పాం సాగు రైతుల వరం అని, ఆయిల్ పాం సాగు విస్తరణ పెంచాలని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను కోరారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సమీపంలోని పోతారాం శుభం గార్డెన్స్ లో ఆయిల్‌పామ్ పంట పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆయిల్ ఫెడ్ కారపొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం రైతును రాజు ను చేసేందుకు కట్టుబడి ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా ఆయిల్ పాం సాగు కు ప్రభుత్వం పెద్ద ఎత్తున్న ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలంటే ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రైతులకు సూచించారు. ఈ అవగాహన సథస్సుకు పెద్ద ఎత్తున్న రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆయిల్ ఫెడ్ ఇ.డి ప్రశాంత్ కుమార్, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల తనిఖీ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా : ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ మహంకాళి టెంపుల్ బైపాస్ రోడ్ లో గాలా పెట్రోల్ బంకును ఫైర్ సిబ్బంది తనిఖీ చేసి పెట్రోల్ బంకు గురించి తగు నిబంధనలు పాటిస్తున్నారో లేదో పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. పెట్రోల్ బంకుల యాజమాన్యం కూడా ఫైర్ సేఫ్టీ పాటిస్తున్నామని ఫైర్ సిబ్బంది ఇచ్చిన సలహాలు సూచనలు పాటిస్తూ పెట్రోల్ బంకు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.



## సొంతింటి కల సహకారం

**ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి మే 30 : కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు సొంతింటి కల సాగరమవుతుందని ఏఎంపీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తో పాటు వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఎంపీడీవో భీమ జయశీల తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ గత పదేళ్లుగా నిరుపేదలు ఇళ్ల కోసం ఎదురుచూశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఏడేదిన్నర కాలంలోనే లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. అనంతరం ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినిగం చేసుకుంటూ ప్రభుత్వ సూచనల మేరకు మూడు నెలల్లోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. బోయినపల్లి మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ఎంపీడీవో లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్, కాంగ్రెస్ నాయకులు నల్లమోహన్, ధ్యావమహిపాల్ రెడ్డి, గుంటి జలంధర్, పొత్తూరి మహేందర్ , కారోబర్ నాగరాజు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 30: చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల భూమి పూజ బోయిన్పల్లి మండలం లో ని కోరేం. బూరుగుపల్లి.తడగొండ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం భూమి పూజ ఆయా గ్రామాల లబ్ధిదారులతో చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ జయశీల. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ . బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. తడగొండ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ సత్తయ్య. నరసయ్య వెంకటేష్ అంజయ్య. లక్ష్మణ్. కేశవరెడ్డి రఫిక్ మండల నరేష్ గుడి శ్రీనివాసరెడ్డి.గ్రామ కార్యదర్శులు గ్రామ అధికారులు హౌసింగ్ ఏఈ. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



జమ్మికుంట మే 30 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయం లో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అదే విధంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ తో పాటు టిపిసిసి కార్యదర్శి సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలిగురి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పతకాల అనిల్, బుర్ర కుమార్ గౌడ్, మండ అశోక్,పోతుల శ్రీనివాస్, మాజీ నాయకులు లింగారావు, పిట్టల రమేష్, సలీం, పంజాల అజయ్, మండల నాయకులు దొగ్గల భాస్కర్, తిరుపతి శ్రీనివాస్,మ్యకమల్ల అశోక్, ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాస్, అల్లం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల నాటండి... ప్రకృతిని కాపాడండి

**పగడాల మల్లేష్**



ఖమ్మం , మే 30 ( వాయిస్ టుడే): ప్రతి ఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటాలని ప్రముఖ ప్రకృతి పర్యావరణం ఉద్యమకారులు పగడాల మల్లేష్ అన్నారు.. శుక్రవారం న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దంసాపురం కొత్తగూడెం చెరువు కట్ట ం ఖమ్మం అల్లిపురం కొత్తగూడెం రోడ్డు కి 2 వైపుల వివిధ వృక్షజాతుల విత్తనాలను చల్లడం జరిగింది.. చెరువు కట్టమీద ఇరువైపుల కూడా చల్లడం జరిగింది.. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ మొక్కలు చెట్లు నాగరికతకు మూలాధారమన్నారు..

మనుషులు జీవరాశి ఆక్సిజన్ శ్వాస తీసుకుని కార్బన్ డయాక్సైడ్ విడుదల చేస్తారని ం మొక్కలు చెట్లు కార్బన్డక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ జీవరాశి కి అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.. వానలు వాపస్ రావాలన్నా కోతులు అడివి కీ పోవాలన్నా మొక్కలు చెట్లు పెంచాల్సిన అవసరం ఉందనీ ఆయన పిలుపునిచ... అతివృష్టి అనావృష్టి బారిన పడకుండా ఉండటానికి మొక్కలు నాటాలని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ - సిపిఐ 1 టౌన్ ఏరియా నాయకులు సామేలు, మాడుగుల నాగేశ్వరరావు, శ్రీను, వెంకటేశ్వర్లు, కరీం ఇంకా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ప్రతిష్ఠాపనకు సిద్ధమైన పోచమ్మ తల్లి నూతన ఆలయం

**నేడు నుండి మూడు రోజులపాటు ప్రతిష్టాపన మహోత్సవాలు**

బోయినపల్లి మే 30 : బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నేటి నుండి నూతన ఆలయం లో నుండి మూడు రోజులు అమ్మవారి ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించబడును తెలిపారు. మొదటి రోజు జలధివాసము ,ఆదివాసంగా పూజ, హారతి ,మంత్రపుష్పం, రెండవ రోజు ఆదివారము గణపతి పూజ, స్థాపితమంటపదేవారాధన , హావనము, సామూహిక హెూమాలు, స్థాపిత హెూమాలు ,అంకురారోపణ, కలశ స్థాపన , మహాస్థాపనము, సాయంత్రము ధన ధాన్య ఫల పుష్ప సయ్యాది వాసములు ,ఆదివాసంగా పూజ ,హారతి ,మంత్రం పుష్పము, మూడవరోజు సోమవారం దేవత యంత్ర స్థాపన విగ్రహ ప్రతిష్టాపనము , కళన్యాసము ,ప్రాణ ప్రతిష్ట, బలిహరము, దిష్టి కుంభము,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.





## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి క్షేత్రానికి భక్తుల తాకిడి కొనసాగుతోంది. శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. విద్యాసంస్థలకు వేసవి సెలవులు ముగుస్తుండటంతో పాటు కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లి వచ్చిన వారు కుటుంబసభ్యులతో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కల్యాణకట్ట, ధర్మగుండం, ఆలయ పరిసరాలు, వివిధ క్యూలైన్లు, ప్రాంగణం, ప్రసాదాల విక్రయ కేంద్రాలు భక్తులతో కిక్కి రిసిపోయాయి. భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు.





## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తా వద్ద మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ గారి చిత్రపటానికి వరికి మరియు14 రకాల వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచినందుకు మోడీ గారికి, కేంద్రప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలుపుతూ క్షిరాభిషేకం చేసిన నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఏరెడ్డి రాజిరెడ్డి, గొనె భాస్కర్, చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఎరుగోక్కుల రమేష్, కొమ్మన్నబోయిన సంతోష్ యాదవ్, చల్ల నర్సయ్య, జింక శ్రీనివాస్, బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చొక్కాల మధు, కొలనూరి సంజీవ్ రెడ్డి, నాంపల్లి అరవింద్, బూర శేఖర్, రెడ్డవెని రాజు, నాగుల సురేష్, ఎర్రం లక్ష్మీ నర్సు, ముడికే రాములు, పోచంపల్లి భాను, బొల్లు తిరుపతి, సోలంకి అరవింద్, గాండ్ల తిరుపతి, బాలకృష్ణ, కంసాని రాము, పండుగ దేవరాజు, గడ్డి ప్రశాంత్, చొక్కాల ప్రశాంత్, గొడుగు మహేష్, ముడికే శ్రీనివాస్, పోతర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

